ప్రజాశక్తి

గురువారం 13 జులై 2023 5

కర్నూలు

వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికారులు

సెప్టెంబర్ 15 నాటికి భవనాల పూర్తి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సెప్టెంబర్ నెల 15 నాటికి ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎస్ఇని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనులు, ప్రాయారిటీ భవనాల నిర్మాణాల అంశాల మీద మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత భవనాలకు సంబంధించిన నిర్మాణాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 15 నాటికి పెండింగ్ లో ఉన్న ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులు ఈ అంశం మీద ఈరోజు సమీక్ష నిర్వహించుకొని, యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని పంచాయతీరాజ్ ఎస్ఇకి పంపించాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి దేవనకొండ, కల్లూరు, కృష్ణగిరి, ఆస్పరి మండలాలలో ఉపాధి హామీ పని దినాల శాతాన్ని తక్కువ నమోదు చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధి హామీ పని దినాల శాతాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒలు, ఎపిఒలను కలెక్టర్ అదేశించారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ ప్రజలకు ఉపాధి కల్పించడంలో, దివ్యాంగులకు ఉపాధి పనులు కల్పించడంలో పురోగతి సాధించాలన్నారు. ఎన్ఎంఎంఎస్(నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం) యాప్ ద్వారా ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికుల హాజరును తీసుకోవడంలో గూడూరు లాంటి మండలాలు 100 శాతం సాధిస్తుంటే క్రిష్ణగిరి, వెల్దుర్తి, నందవరం, దేవనకొండ మండలాలు 70 శాతం లోపల పురోగతి సాధించడం ఏంటని కలెక్టర్ ప్రశ్నించారు. మీరు తక్కువ శాతాన్ని నమోదు చేయడం వల్ల జిల్లా పురోగతిలో వెనుక పడుతుందని అన్నారు. సంబంధిత ఎపిఒలు కార్మికుల హాజరు శాతంలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ అథెంటిఫికేషన్‌కు సంబంధించి పెద్దకడబూరు, ఆదోని మండలాలు తక్కువ శాతం పురోగతి సాధించారని పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్‌కు సంబంధించి బ్లూ ఫ్రాగ్ యాప్‌లో పిట్టింగ్ అప్‌డేషన్ చేయడంలో కల్లూరు మండలం తక్కువ శాతంలో ఉందని పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి.అమర్నాథ్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఇ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వజ్రాన్వేషణ...

- వజ్రాల కోసం పొలాల్లో జన జాతర
- అదృష్టాన్నిపరీక్షించుకుంటున్న ప్రజలు
- అత్యంత విలువైన వజ్రాలను కూడా తక్కువ రేటుకు కొంటున్న వ్యాపారులు
- పట్టించుకోని రెవెన్యూ, పోలీస్ శాఖ

ప్రజాశక్తి-తుగ్గలి

చినుకు పడితే చాలు వజ్రాలు భూమిలో నుండి పైకి లేస్తాయని ఇక్కడ నమ్మకం... అందుకే ఈ ప్రాంతంలో వజ్రాలు దొరుకుతాయని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండాలుగా వచ్చి అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. వర్షాలు ప్రారభం కావడంతో బుధవారం నుంచి వజ్రాల అన్వేషణ ప్రారంభమైంది. వివిధ ప్రాంతాల ప్రజలు పొలాల బాట పట్టారు. ఈనేపథ్యంలో ప్రజాశక్తి ప్రత్యేక కథనం.....

క్రీస్తుశకం 18వ శతాబ్దంలో గుత్తి కోటను పరిపాలిస్తున్న సమయంలో శ్రీకృష్ణదేవరాయలు ఇక్కడ నుండి చెన్నంపల్లి కోట, అశోక శిలాశాసనం, మండిగిరి తదితర ప్రాంతాలకు అక్కడున్న వజ్రాల వైడూర్యాలను ఒంటెల ద్వారా, ఏనుగుల ద్వారా తరలించే సమయంలో ఆ ప్రాంతంలో జారిపడినవే ఇప్పుడు లేస్తున్నాయని చరిత్రకారులు చెబుతున్నారు. గుత్తి కోట నుండి, చెన్నంపల్లి కోటకు 15 మైళ్ళ దూరం వయా జొన్నగిరి మీదుగా అక్కడ దాచిన వజ్రాలను తీసుకెళ్లే సమయంలో పడి ఉంటాయని అందుకే ఈ ప్రాంతంలో మాత్రమే వజ్రాలు చినుకు పడితే పొలాల నుండి పైకి లేస్తాయని చరిత్రకారులు చెబుతున్నారు. ప్రజలు నమ్ముతున్నారు. అలా దొరుకుతున్నాయి కూడా ....

వజ్రాల కోసం అన్వేషిస్తున్న స్థానికులు

తుగ్గలి మండలం జొన్నగిరి, ఎర్రగుడి, ఉప్పర్ల పల్లె, పగిడిరాయి, బొల్లవానిపల్లి, రాంపురం, చెన్నంపల్లి తదితర గ్రామాల్లో వివిధ ప్రాంతాల నుండి ప్రజలు దండోపతండాలుగా వచ్చి ఇక్కడ వజ్రాలను వెతుకుతారు. వారి అదష్టాన్ని పరీక్షించుకోవడానికి ఉదయం నుండి సాయంత్రం దాకా దూర ప్రాంతాలకు చెందిన ప్రజలు వందల సంఖ్యలో వచ్చి ఇక్కడ వజ్రాలను వెతుకుతున్నారు. వజ్రాలను దొరికిన మరుక్షణమే వ్యాపారులు అత్యంత విలువైన వజ్రాలను కూడా తక్కువ రేట్లకే కొంటున్నారు. వజ్రాల విలువ తెలియని అమాయక ప్రజలు లక్షల విలువ చేసే వజ్రాలను కూడా తక్కువ రేట్‌కు అమ్ముకుంటుంటారు. ఇంత బహిరంగంగా వజ్రాల వ్యాపారం జరుగుతున్నప్పటికీ అటు పోలీసు శాఖ, ఇటు రెవిన్యూ శాఖ పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వజ్రాలను కొంటున్నట్లు తెలుస్తోంది. కొన్ని సంవత్సరాలు నుండి జరుగుతున్నా సంబంధిత శాఖలు మాత్రం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం. వజ్రాలు విలువ తెలిసిన ప్రజలు ఏకంగా వజ్రాల టెండర్లు వేసుకుని అమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది. అనంతపురం, గుత్తి, ఆదోని, మద్దికేర మండలం పెరవలి, తుగ్గలి మండలం జొన్నగిరి తదితర గ్రామాలకు చెందిన వ్యాపారులు వజ్రాలను తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ ఈ ప్రాంతంలో చినుకు పడితే పొలాల్లో జన జాతర లాగా వజ్రాల అన్వేషణ కొనసాగుతుంది.

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు అవసరం

- వ్యవసాయం, విద్య , వైద్య రంగాలను అభివృద్ధిపై దృష్టి - సాగునీటి ప్రాజెక్టులు, ఐటి పరిశ్రమలు అవసరం - కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

'జిల్లా సమ సమగ్రాభివృద్ధికోసం రూ.10వేల కోట్లు ప్రభుత్వం కేటాయించాలి. వ్యవసాయం, విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలి. యువతకు ఉపాధి పెంచే ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ (ఐటి), పరిశ్రమలు అవసరం' అని ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా 'జిల్లా సమగ్రాభివృద్ధి' అంశంపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు , విద్యావేత్తలు, మేథావులు, ప్రజాసంఘాల నాయకులు సూచించారు. కర్నూలు లలితకళా సమితిలో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ నరసింహా అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువు చేసిన సూచనలు, సలహాలు.....

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రవిద్యాసంస్థల ఛైర్మన్ జి.పుల్లయ్య

నిర్లక్ష్యానికి గురయిన కర్నూలు జిల్లా

- ఆర్థికవేత్త, అర్థశాస్త్ర డాక్టర్ మన్సూర్ రహ్మాన్

కర్నూలు జిల్లాలోని అన్ని రంగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. వ్యవసాయం, విద్యా, వైద్యం, రవాణా, నిర్మాణ, టూరిజం లాంటి రంగాలు రాష్ట్ర, జిల్లాల విభజనకు పూర్వం తర్వాత అభివృద్ధికి నోచని పరిస్థితులను విశ్లేషించారు. చరిత్రలో కర్నూలు దాని చుట్టుపక్కల ప్రాంతాల నిర్లక్ష్యానికి ఎలా గురయ్యాయో తెలిపారు. అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు.

విభజన తర్వాత జిల్లా అభివృద్ధికి నోచుకోలేదు

డాక్టర్ కెవి.సుబ్బారెడ్డి, విద్యాసంస్థల అధినేత

రాష్ట్ర విభజన అనంతరం కర్నూలు జిల్లా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది. రక్షణ, విద్య, వైద్యం, రవాణా, పరిశ్రమలు, నీటిపారుదల ప్రాజెక్టులు వంటి రంగాలను ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేయాలి. పాలకులు హామీలు ఇస్తున్నారు. ఆచరణలో పెట్టడంలేదు. అందుకు ఒక ఉదా హరణ ఉర్దూ యూనివర్శిటీని చెప్పవచ్చు. నిర్దిష్ట ప్రణాళికతో ప్రాజెక్టులను నిర్మిస్తే తన యావదాస్థిని ఇవ్వడానికి కూడా సిద్ధం.

స్పెషల్ స్టేటస్ ఇస్తేనే అభివృద్ధి

- భారత్ బజాజ్ షోరూం యజమాని అక్తర్

రాష్ట్రం విడిపోయాక స్పెషల్ స్టేటస్ ఇస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేది. పాలకులకు ఆశ్రద్ధ లేదు. యువత ప్రభుత్వంపైనే ఆధారపడకుండా స్వయం కృషితో వ్యాపారరంగంలోకి రావాలి.

యువత ఉపాధి కల్పనకు కషి చేయాలి

- జి.పుల్లయ్య , రవీంద్రవిద్యాసంస్థల ఛైర్మన్

యువత ఉపాధి కల్పన అవసరం. యువత శక్తి సామర్థ్యాలను వినియోగించుకోవాలి. అన్ని రంగాలపై దృష్టి సారించి అభివద్ధి చేసినప్పుడే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యం. ప్రతి సంవత్సరం రూ. 15 వేల కోట్లు కేటాయించాలి. ప్రతి సెక్టార్‌లో కమిటీలు వేసి మూడు నెలలకోసారి చర్చించాలి. రాజకీయ నాయకుల వెంటపడితేనే అభివద్ధి సాధ్యమవుతుంది. ఏదైనా జిఒ కాగితాలకు పరిమితం కాకుండా కార్యరూపం దాల్చినప్పుడే ప్రయోజనం ఉంటుంది.

అభివద్ధికోసం నేను సైతం ముందుంటా

- ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ

ప్రజా శ్రేయస్సు కోరే ప్రజాశక్తి చేసే ప్రతి కార్యక్రమంలో నా వంతు సహకారాన్ని అందిస్తా. నా ప్రాంతానికి నేను ఏదో ఒకటి చేయాలని తపన ఉంది. పచ్చదనం, పరిశుభ్రత అవసరం. ఈ ప్రాంతం ప్రజలపై కరుణ, దయ, వాత్సల్యం, అభివృద్ధి చేయాలనే తపన అవసరం. రాజకీయ నాయకులు , బ్యూరోక్రాట్స్, న్యాయనిపుణులు శ్రద్ధ పెట్టాలి. అలాంటి శ్రద్ధ పెట్టేలా ప్రజల నుంచి ఒత్తిడి పెరగాలి.

సాగునీటి ప్రాజెక్టు లే జిల్లాకు జీవనాడి

- సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్

వ్యవసాయ అభివృద్ధి చెందితేనే అన్ని రంగాలు అభివద్ధి చెందుతాయి. అందుకు మిగులు , వరద జలాలను వినియోగించుకునే విధంగా ప్రాజెక్టులను నిర్మించాలి. జిల్లా అభివద్ధి పట్ల రాజకీయ నాయకులకు చిత్తశుద్ధి లేకనే వెనుకబాటుకు కారణం. జిఒలు చేయడం కాదు వాటిని ఆచరణలోపెట్టాలి. నిధులివ్వాలి. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం ఈనెల 26 నుంచి 31 వరకు ఆదోని నుంచి కర్నూలు వరకు మహా పాదయాత్ర చేస్తుంది. అందుకు ప్రజలు సంపూర్ణ సహకా రాలు అందించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

కర్నూలులో హైకోర్టు పెట్టాలి

- ఐలు నాయకులు లక్ష్మణ్

కర్నూలుకు హైకోర్టు వస్తే వేర్పాటు వాద ఉద్యమాలు రావు. న్యాయ రాజధాని వస్తే అనేక రంగాలు బాగుపడుతాయి. హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు కర్నూలులో ఉంటే విద్య, వైద్యం, వ్యాపార రంగాలకు చేయూత వస్తుంది. యువతకు ఉపాధి లేకపోవడంతో మత్తు పదార్థాలకు బానిసలై దొంగతనాలకు పాల్పడుతున్నారు.

రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

- మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శమంతకమణి

రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. అందుకు కల్తీలేని విత్తనాలు, ఎరువులు అందించాలి. సాగునీటి ప్రాజెక్ట నిర్మాణానికి సమిష్టిగా పోరాడాలి. ప్రజాశక్తి దినపత్రిక ఆధ్వర్యంలో ఇలాంటి చర్చాగోస్టులు నిర్వహించడం సంతోషకరమైన విషయం.

నాయకుల నిర్వాకం వల్లే పరిశ్రమల మూత

- పిబివి.సుబ్బయ్య, ప్రైవేట్ పాఠశాలల యజమానుల సంఘం నాయకులు

నాయకుల నిర్వాకం వల్లే పరిశ్రమలు మూతపడ్డాయి. వేలాది మందికి ఉపాధి పోయింది. యువతకు పనిలేక రెంటికి చెడిన రేవడిగా తయారయ్యింది. ప్రభుత్వ విద్యాసంస్థలు , విశ్వవిద్యాలయాల ప్రాధాన్యత తగ్గేలా నిర్వీర్యం చేస్తున్నారు. తదిన ఫ్యాకల్టీ లేదు. జిల్లా సమగ్ర అభివద్ధి కోసం పాలకులపై ఒత్తిడి పెంచాలి.

సాగునీరు ,వాటర్ షెడ్లు ఏర్పాటు చేయాలి

నంది అవార్డు గ్రహీత మహమ్మద్ మియా

సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలి. వాటర్ షెడ్‌లు ఏర్పాటు చేస్తే భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంది. వానమ్మ..వానమ్మా ...ఒక్కసారి వచ్చేపోవే వానమ్మా... అంటూ గేయాలాపన చేశారు. గుండ్రేవుల వేదవతి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలన్నారు.

ఇండస్ట్రియల్ పార్క్ పెట్టాలి

- వాసుదేవయ్య, ప్రైవేటు పాఠశాలల యజమానుల సంఘం నాయకులు

వ్యవసాయం అభివృద్ధి కోసం ప్రాజెక్టులు నిర్మించాలి. ఎమ్మిగనూరు లాంటి ప్రాంతాలలో టెక్స్‌టైల్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. విద్యారంగంపై రూ.35 వేల కోట్లు పెడితే యువత ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయి.

కర్నూలు త్యాగానికి మారుపేరు

- జంధ్యాల రఘుబాబు-సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు

కర్నూలు ఒకప్పుడు రాజధానిని హైదరాబాదుకు ఇచ్చి త్యాగం చేసింది. ప్రస్తుతం జిల్లా విభజనలో కూడా త్యాగాలు చేసింది.జిల్లా వాసులకు తీవ్ర నష్ట వాటిల్లింది. నీటి పారుదల ప్రాజెక్టులు వ్యవసాయం పరిశ్రమలు విద్యా, వైద్యం పై నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. ఇన్సూరెన్స్ విభాగంలో కొత్త ఉద్యోగాల లేవు.

కళల ప్రోత్సాహానికి ఆడిటోరియం నిర్మించాలి

- జెఎన్ శేషయ్య, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం

కర్నూలు నుంచి 50 మంది నంది అవార్డులు పొందిన వారున్నారు. ఈ రంగానికి ప్రోత్సాహం లేదు. కళా ప్రదర్శన కోసం ఉన్న ఓపెన్ థియేటరును కూడా కూల్చి వేశారు. విజయకళామందిర్ పేరుతో నిధులు కేటాయించి శంకుస్థాప చేసి కొందరి స్వార్థం కోసం నిలిపేశారు. కళాకారులను ప్రోత్సహించే విధంగా ఒక ఆడిటోరియంలో ఏర్పాటు చేయాలి.

యువతకు ఉపాధిని పెంచే పరిశ్రమలు రావాలి

- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్

యువత ఉపాధి అవకాశాలు పెంచే పరశ్రమలు ఏర్పాటు చేయాలి. ప్రతి వంద మందిలో 67 మంది నెలకు వారు బతకడానికి మాత్రమే సంపాదిస్తున్నారు. ఫార్మా ఐటీ రంగాలను నెలకొల్పాలి. యువత రాజకీయాల కతీతంగా ఉద్యమించాలి. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జయరాజు, కెవిపిఎస్ జిల్లాకార్యదర్శి ఆనంద్ బాబు, టిఎల్ఎఫ్ నాయకురాలు కిరణ్మయి, ప్రజాసంఘాల నాయకులు,చార్టెడ్ అక్కౌంటెంట్ కృష్ణవేణి, ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జి చంద్రయ్య, సిబ్బంది ఎం.రాజు, రామాంజనేయులు, ఎల్లాగౌడ్,హరికృష్ణ, నవీన్, రాజశేఖర్, విలేకరులు పాల్గొన్నారు.

గులాం రసూల్‌ఖాన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పిస్తున్న కవులు

మతోన్మాదశక్తులకు తరిమికొడదాం : కవులు

ప్రజాశక్తి- కర్నూలు కల్చరల్

దేశంలో మతోన్మాదశక్తులు పెట్రేగి దేశసమైక్యతను దెబ్బతీస్తున్నాయని కవులు కళాకారులు ఈ తరహా ఉన్మాదానికి వ్యతిరేకంగా కలాలు ఝుళిపించాలని కర్నూలు కవులు ఆకాంక్షించారు. లలిత కళాసమితిలో దేశస్వాతంత్ర్యం కోసం అమరుడైన కర్నూలు చివరి నవాబు గూలాం రసూల్ ఖాన్ 183వ వర్ధంతి సభను బుధవారం ఇంటెలెక్చువల్ కలెక్టివ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గులాం రసూల్‌ఖాన్ జీవితాన్ని యువతరానికి, విద్యార్థులకు పరిచయం చేయాలని, అలా చేసినపుడే విద్యార్థుల్లో దేశభక్తిని రగిలించిన వాళ్ళమౌతామని కవులు పేర్కొన్నారు. సభలో కవులు జి.వెంకటకృష్ణ, మారుతీ పౌరోహితం, ఎస్ఎండి ఇనాయతుల్లా, నాగేశ్వరాచారి, ఖాదర్ ,ఎస్‌డివి అజీజ్ , ఎస్‌సి, ఎస్‌టి,బిసి మైనార్టీ నాయకులు పట్నం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో రవీంద్ర టాలెంట్ విద్యార్థి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థినిని అభినందిస్తున్న సుబ్బయ్య

ఎన్‌టిఆర్ శతజయంతి మహోత్సవాల సందర్భంగా టిజివి కళాక్షేత్రంలో 'నత్య నీరాజనం' లో పాల్గొని 'ఎన్టిఆర్ నాట్యకేళి' అవార్డును రవీంద్ర టాలెంట్ స్కూల్ విద్యార్థిని కె.లక్ష్మీ ప్రశాంతి కైవసం చేసుకున్నట్లు కరస్పాండెంట్ పిబివి. సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా టిజివి కళాక్షేత్ర అధ్యక్షులు పత్తిఓబులయ్య, కన్వీనర్ కరీముల్లా ప్రత్యేక అభినందనలు–తెలియజేస్తూ మెమెంటో, ప్రశంసాపత్రం ను అందజేసినట్లు సుబ్బమ్మ తెలిపారు. ఈ సందర్భంగా అభినందన సభలో పిబివి. సుబ్బయ్య మాట్లాడుతూ కుమారి లక్ష్మీ ప్రశాంతి ఇప్పటికే చాలా కార్యక్రమాల్లో పాల్గొని పెద్దల మన్ననలను పొందటం హర్షణీయమన్నారు. ప్రిన్సిపల్ శారదదేవి, ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర, కో–ఆర్డినేటర్ అక్తర్ బేగం పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మలాల పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మద్దికేర

విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న అతిథులు

మద్దికెర మండల పరిధిలోని స్థానిక కెవిఆర్ గర్ల్స్ స్కూల్లో స్కూల్ ఇన్చార్జి అధ్యక్షతన మలాల యూసఫ్ జాయ్ పుట్టినరోజు వేడుకలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధి కారిరంగస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ మలాల యూసఫ్ జాయ్ ఆదర్శవంతమైన యువతీ అని అతి చిన్న వయసులోనే తన చుట్టుపక్కల బాలికలపై జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకించి వారి హక్కుల కోసం పోరాటం చేసిందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కడవల రవికుమార్ మాట్లాడుతూ మలాల యూసుఫ్ ప్రపంచంలో అతి చిన్న వయసు 25 సంవత్సరాలులోనే నోబెల్ బహుమతి పొందిన వ్యక్తి అన్నారు. పాకిస్తాన్ ప్రాంతంలో బాలికల చదువుల కోసం హక్కులకై పోరాడి స్వేచ్ఛ స్వతంత్రం తెచ్చిన సాహసి అన్నారు. వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి ఎ.అపర్ణ, రెండవ బహుమతి గీత, మూడో బహుమతి సమీరాబి, నాలుగో బహుమతి వై.భార్గవిలు అందుకున్నారు. స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఆది నారాయణ రెడ్డి ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కడవల రవికుమార్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వంశీ, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు సుమంత్, పీరా, శివ పాల్గొన్నారు.

విశ్వజిత్ ట్రేడర్స్‌లో కొనుగోళ్ల నిలిపివేత

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ లోని విశ్వజిత్ ట్రేడర్స్‌లో తగిన బిల్లులు ఆధారాలు లేనందున ఎఒ మల్లేష్ కుమార్ స్టాఫ్ సేల్ విధించారు. బుధవారం తనిఖీ చేసి స్టాకు, ధరల పట్టికను పరిశీలించారు. రూ 3 లక్షల విలువైన విత్తనాలు స్టాకు ఉందని అయితే బిల్లులు లేని కారణంగా స్టాఫ్ సేల్ విధించామని మా అనుమతి పొందే వరకు ఆ దుకాణంలో విత్తనాలు కొనవద్దని ఎఒ రైతులకు సూచించారు.

సింగవరంలో డెంగీపై అవగాహన

ప్రజాశక్తి-సి బెళగల్

డెంగీపై అవగాహన కల్పిస్తున్న ఒఒఆర్‌డి

మండలంలోని సింగవరంలో ఇఒఆర్‌డి సందీప్ బుధవారం డెంగీపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇటీవల సాయన్న అనే వ్యక్తికి డెంగీ సోకిందని ప్రస్తుతం ఆరోగ్యాంగా ఉన్నారని తెలిపారు. ఇందులోనే ఆశా వర్కర్ల సమక్షంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రధానంగా డెంగీ పై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

17న బడుగు బలహీన వర్గాల సదస్సు

కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

బడుగు బలహీనర్గాల రౌండ్ టేబుల్‌కు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ , బడుగు బలహీన వర్గాల ఐక్య వేదిక నాయకులు వైసిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మద్దయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్, వైసిపి ఉమ్మడి కర్నూలు జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ యూనుస్ బాష, బిసి.విభాగం రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ ఆచారి, అఖిల భారత బిసి.రిజర్వేషన్ల పోరాట సమితి జాతీయ కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్యలు బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌సి,ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం "బడుగు బలహీన వర్గాల ఐక్య వేదిక సంఘాన్ని స్థాపించారు. ఈ వేదికకు కన్వీనర్లుగా సిహెచ్.మద్దయ్య, మద్దూరు సుభాష్ చంద్రబోస్, షేక్‌యూనస్ బాష, దేవపూజ ధనుంజయ ఆచారి, బత్తుల లక్ష్మీకాంతయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారి ఆధ్వర్యంలో ఈ నెల 17న కర్నూలు మండల పరిషత్ మీటింగ్ హాలులో 'సామాజిక న్యాయం – జగనన్న తోనే సాధ్యం'అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ రౌండ్ టేబుల్ సమావేశానికి బడుగు బలహీనర్గాల నాయకులందరూ హాజరు కావాలని కోరారు

కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ , సిహెచ్ మద్దయ్య , తదితరులు

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా , తదితరులు

ప్రాథమిక పాఠశాల విలీనాన్ని ఆపాలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మామిదలపాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విలీనాన్ని ఆపాలని ఎస్ఎఫ్ఐ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు డిఇఒకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నారన్నారు. గత సంవత్సరం మధ్యలో 3,4,5 తరగతులు స్టాంటన్ పురంలో ఉన్న ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంతో విద్యార్థులు అంత దూరం పాఠశాలకు వెళ్లలేక మధ్యలోనే చదువుకు దూరం అవుతున్నారన్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే హైవే రోడ్డు , కెనాల్ ఉండడంతో ఏమైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. డిఇఒ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మామిదాలపాడు ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ యాకూబ్ , నాయకులు ధన్యవాదాలు తెలిపారు. నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్, సాయి ఉపాధ్యక్షులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జీతాల చెల్లింపుతో పాటు ఉపాధ్యాయుల అక్రమ బదిలీలు రద్దు చేయాలని కోరుతూ గురువారం డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లప్ప, జయరాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డిఇఒ కార్యాలయం ఎదుట సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ప్రభుత్వ భవనాల స్థలాలను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వ భవనాలు, నేషనల్ హైవే రోడ్డుకు సంబంధించిన ల్యాండ్ సేకరణ భూములను ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ నారాయ రెడ్డి మౌర్య బుధవారం పరిశీలించారు. ఆదోని పట్టణంలో ఆస్పరి రోడ్డులోని బైపాస్ రహదారికి సంబంధించిన స్థల ప్రాంగణాన్ని, ఎమ్మిగనూరు రోడ్డులోని ఎస్. కొండాపురం గ్రామ సమీపంలో ఆర్బీకే, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కపటి రోడ్డులో పౌర సరఫరాల గోడౌన్, పెద్దకడబూరు మండలం హనుమాపురం గ్రామ సమీపంలో పౌర సరఫరాల గోడౌన్ నిర్మించుటకు అధికారులు నివేదిక ప్రతిపాదనలు పంపిన స్థలాలను క్షేత్ర స్థాయిలో జెసి పరిశీలించారు.

స్థలాలను పరిశీలిస్తున్న జెసి

రికార్డు రూమ్‌ల తనిఖీ: ఆదోని సబ్ కలెక్టర్, ఆదోని తహసిల్దార్ కార్యాలయాల్లోని ప్రతి సెక్షన్, కంప్యూటర్ రూమ్, రికార్డు రూమ్‌లను జెసి తనిఖీ చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యాలయం సిబ్బందికి సూచించారు. స్పందనలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. పనుల నిమిత్తం కార్యాల యానికి వచ్చిన వారిపట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, మండల సర్వేయర్ రమణ పాల్గొన్నారు.

మెరుగైన బోధన చేయండి

- ఎస్ఎస్ఎ మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్

డిజిటల్ తరగతులను పరిశీలిస్తున్న డాక్టర్ వేణుగోపాల్

ప్రజాశక్తి - చిప్పగిరి

విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందివ్వాలని అధ్యాపకులకు మండల ప్రత్యేక అధికారి సర్వ శిక్ష అభియాన్ డాక్టర్ వేణుగోపాల్ సూచించారు. బుధవారం ఎంఈఓలు సావిత్రి, బాలా నాయుడు ఆధ్వర్యంలో చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులు ఎలా నిర్వహిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం అందించే గోరుముద్ద పథకంలో నాణ్యతతో కూడిన భోజనం అందివ్వాలని మధ్యాహ్న భోజన నిర్వహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా జరుగుతున్న నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

మండల అధికారులతో సమావేశం: మండల కార్యాలయంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కొండయ్య ఏపీఎం నాగార్జున ఏపీఓ మాధవ శంకర్ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో జరుగుతున్న ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు, జగనన్న కాలనీ నిర్మాణాలు వేగవంతం చేయుటకు కృషి చేయాలన్నారు. పిఆర్ ఏఈ చోలా రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామ్‌నీలా, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన, అధికారులు పాల్గొన్నారు.

కెజిబివిలో సీటు ఇప్పించండి

ప్రజాశక్తి - హొళగుంద

కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సీటు ఇప్పించండి అని విద్యార్థిని కురువ శాంతమ్మ వేడుకుంటోంది. మండలంలోని హెబ్బూరు విద్యార్థిని శాంతమ్మకు కెజిబివిలో ప్రవేశానికి ఈ సంవత్సరం అప్లికేషన్ ఆన్లైన్ చేసుకున్నది. మంగళవారం సీటు వచ్చిందంటూ ఫోన్ రావడంతో ట్రంకు పెట్టతో ఆశతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి విద్యార్థిని శాంతమ్మ తల్లిదండ్రులు వెళ్లి అడ్మిషన్ చేసుకోవాలని చెప్పగా సిబ్బంది మీ పేరు లేదని చెప్పడంతో ఏడుస్తూ నిరాశతో ఇంటికి వెనక తిరిగారు. జిల్లా కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ పరిషత్ ఆఫీసర్ చర్యలు తీసుకుని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సీటు వచ్చేలా చూడాలని విద్యార్థిని శాంతమ్మ, తల్లిదండ్రులు కె.పంపనా, మహంకాళిఅమ్మ విజ్ఞప్తి చేశారు.

సీటు లేదని చెప్పడంతో వెనుదిరుగుతున్న విద్యార్థిని, తల్లిదండ్రులు

సంక్షేమ పథకాలే ధీమా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం

సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, హెల్త్ క్లినిక్ సెంటర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర కారణంగానే వర్షాలు వెనక్కి వెళ్తున్నాయని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ సింగిల్‌గా పోటీ చేయాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు. అనంతరం జగనన్న సురక్షలో భాగంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంచార్జీ విశ్వనాథ్ రెడ్డి, జెడ్పీటీసీ గోవిందమ్మ, సర్పంచ్ మేకల సుజాత, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ మణిమంజరి, ఎస్ఐ కిరణ్ బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేస్తున్న నాగరాజు గౌడ్

కౌతాళం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకం పేదలకు ఒక వరమని ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ అన్నారు. ఉరుకుంద గ్రామంలో లబ్ధిదారులకు ధృవపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - దేవనకొండ

ఈనెల 26 నుండి సిపిఎం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలోని దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని, అదేవిధంగా జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఎం ఆధ్వర్యంలో ఆదోని నుండి కర్నూలు వరకు చేపడుతున్నటువంటి మహా పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు బి.వీర శేఖర్ కోరారు. బుధవారం ఆ పార్టీ మండల కమిటీ ప్రజాసంఘాల బాధ్యుల సమావేశం యూసుఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని కేవలం ఎన్నికల హామీలుగానే వేదవతి, హంద్రీనీవా, గురు రాఘవేంద్ర, ఆర్డీఎస్ కుడికాలువ, గుండ్రేవుల, తదితర సాగునీటి ప్రాజెక్టులు ఉంటున్నాయని వీటిని పూర్తి చేయడంలో గత 20 సంవత్సరాలుగా పాలకులకు చిత్తశుద్ధి లేదని వీటిని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా సమగ్ర అభివద్ధి కావాలంటే పరిశ్రమలు,విద్యా, వైద్య రంగాలలో ప్రభుత్వం పెట్టుబడులు పెట్టాలని ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్, రైల్వే వ్యగన్ వర్క్ షాప్ నిర్మాణాలు వెంటనే చేపట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాయలసీమ జిల్లాల లోని తలమానికంగా ఉన్న ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ఏయిమ్స్ స్థాయిలో అభివృద్ధి చేయాలని ఆ విధమైన పద్ధతిలో మౌలిక సదుపా యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. విద్య పరంగా రాయలసీమ విశ్వవిద్యాలయం ఉన్న విశ్వవిద్యాలయంలో కు నిధులు లేక కునరిల్లుతుం దని సరైన ఫ్యాకల్టీలు లేరని, మౌలిక సదుపాయాలు లేవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్, మహబూబ్బాషా, నాయకులు ఓంకార్ ,శ్రీనివాసులు, వీరన్న, పాండు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కర పత్రాలు విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి : రైతు సంఘం

వినతిపత్రం అందజేస్తున్న ఏపీ రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కోసిగి మండ లంలోని కందూకురు గ్రామ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. 2022 ఖరీఫ్లో రైతులు వేసిన పంటలు పూర్తిగా నష్టపోయారని రైతులకు పెట్టుబడి కూడా సైతం రాలేదని రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమాను నామమాత్రంగా ఇచ్చి చేతులు దులుపుకు న్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతుకు ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వాలని రైతు రుణాలు మాఫీ చేయాలని వారు కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వీఆర్వో బాలస్వామికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రాముడు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగేంద్ర కందుకూరు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి : సిపిఎం

దేవనకొండ : ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో పత్తి, ఆముదము, వేరుశనగ తదితర విత్తనాలను పొలాల్లో నాటి వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మొలకలు రాక నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, నాయకులు అశోక్, యూసుఫ్ బాష డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక డిప్యూటీ తహశీల్దార్‌కు సుదర్శన్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో ఆలస్యంగా విత్తనాలు వేస్తున్న నేపథ్యంలో రైతులకు సూచనలు చేయాలన్నారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులకు సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. పందికొన రిజర్వాయర్ నుండి హంద్రీనీవా కుడి కాలువకు నీళ్ల వదలాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తలు మహబూబ్ బాషా, ఓంకార్, అనిల్, పాండు, శ్రీనివాసులు, వీరన్న రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి మంత్రాలయం

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు డిమాండ్ చేశారు. బుధవారం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక మండల అభివద్ధి అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛభారత్ కార్మికులకు ప్రతినెల వేతనాలు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు అతి తక్కువ వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జగన్ అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు నెరవేర్చలేదని విమర్శి ంచారు. పంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామపం చాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతు న్నట్లు ఆయన హెచ్చరించారు. సిఐటియు మంత్రాలయం మండల కార్యదర్శి జయరాజు, గ్రామపంచాయతీ కార్మికుల నాయకులు ప్రసంగి, చిన్న మారన్న భీమేష్ హెజ్కేల్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గోనెగండ్ల : మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం సిఐటియు నాయకుడు బతకన్న కోరారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి రంగనాయకులు, ఎంపీడీవో నగేష్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 551 ప్రకారం టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు దేవదాసు, మునెప్ప, నరసింహుడు, లింగన్న, చాంద్ బాషా పాల్గొన్నారు.

మారెమ్మ ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-ఆలూరు

పట్టణంలోని గ్రామపంచాయతీ మార్గంలో ఉన్న మరెమ్మ అమ్మవారి దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు. స్థానికులు,ఆలయ కమిటీ సభ్యులు వివరాల మేరకు.. రాత్రి వర్షం కురువ డంతో కాలనిలో అందరూ ఇళ్లలోనే ఉన్నారు. అదే అదును చూసుకొని గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి అమ్మవారి ఆలయంలో హుండీ పగులగొట్టి సుమారు రూ.60 వేల నగదు, 25 గ్రాములు వెండి ఆభరణా లు, 6గ్రాముల బంగారంను దొంగలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు రామాంజనేయులు, అనిల్, శేఖర్, మహానంది, రవికుమార్,సుధాకర్ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నివాళులర్పిస్తున్న ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

ఎంఆర్ శ్రీనివాసులు మృతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎంఆర్. శ్రీనివాసులు మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం ఆయన భౌతిక కాయానికి వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఇన్ చార్జీలు తదితరులు ఉన్నారు.

జడ్పి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ 2

మెనూ పాటించాలి : ఎంఇఒ-2

ప్రజాశక్తి - కోసిగి రూరల్

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పనిసరిగా పాటించాలని కోసిగి ఎంఈవో-2 కె.నాగేశప్ప సూచించారు. బుదవారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కందుకూరు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కడ దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కందుకూరు ఆయన తనిఖీ చేసి మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అలాగే నాడు-నేడు కింద జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు పెట్టే భోజనాన్ని ప్రతి రోజు ఉపాధ్యాయులు పరిశీలించి నాణ్యతంగా ఉండేలా చూసుకోవా లన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ సిఆర్పి యోహన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌ను కించపరిస్తే సహించం : జనసేన

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలోని జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కించపరిస్తే సహించేది లేదని జనసేన పార్టీ మండల నాయకులు గణేష్ హెచ్చరించారు. బుధవారం పెద్దకడబూరులో ఆయన మాట్లాడుతూ పవన్ చేసిన వ్యాఖ్యల పైన వాలంటీర్లు తీరు గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుపుకున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. అసలు వాలెంటీర్లకు పవన్ చేసిన వాక్యాలు గురించి సరిగ్గా తెలియకపోయినా వైసిపి పెద్దలు రెచ్చగొట్టి మరీ ధర్నా నిర్వహిస్తున్నారని అన్నారు.

టిడిపి వైపు చూస్తున్నారు

ఉమాపతి నాయుడు

వైసీపీ నుంచి టీడీపీలోకి కండువా వేసే ఆహ్వానించిన ఉమాపతి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

సీఎం జగన్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల విసుగెత్తి రాష్ట్ర ప్రజలు టిడిపి వైపు చూస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు తెలిపారు. ఆదోని మండల పరిధిలోని సంతకూడ్లూర్ గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఉమాపతి నాయుడు కండువా వేసి ఆహ్వానించారు. చేరిన వారిలో హుస్సేన్ సాబ్, హెబ్బటం వుచ్చిరప్ప, ఇస్వి దివన్ బాష, షేక్ పీరా, హెబ్బటం రాజా, శిక్షావలి, ముకన్న, హుస్సేన్, షాదకలి మాభు, సద్దంలకు టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరిస్తూ యువతను ఆకట్టుకున్నరన్నారు. ఆయన బాటలోనే యువత పయనించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలవడం ఖాయమని ఎవరు అధైర్య పడవద్దు అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బసాపురం రామస్వామి, గోవిందప్ప, సోమన్న, ఎల్లప్ప పాల్గొన్నారు.

మౌన సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం

దీక్ష చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు ఆధ్వర్యంలో విజయవాడలో ధర్నా చౌక్‌లో మౌన సత్యాగ్రహ దీక్షకు సంఘీభావంగా బుధవారం ఆదోనిలోని గాంధీ విగ్రహం ముందు మౌన సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గ ఇన్చార్జ్ నీలకంతప్ప, పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వహన అధ్యక్షులు దిలీప్‌డోకా మాట్లాడుతూ అగ్రనేత రాహుల్ గాంధీని బిజేపీ నాయకులు వేధింపులకు గురి చేయడం మానుకోవాల న్నారు. పార్లమెంటులో ప్రశ్నించినందుకు వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం విచారకరమన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను దిగ్విజయంగా పూర్తి చేశారన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై మారుతి రావు, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకుల దేవిశెట్టి వీరేశ్, మనియర్ ఇర్ఫాన్, శ్రీనిత్, సహాయ కార్యదర్శులు నిసార్ అహ్మద్, మద్దిలేటి, మోహన్ రెడ్డి, రాము పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ముద్ర రుణాలు ఇవ్వాలి

బ్యాంకు ముందు నిరసన తెలియజేస్తున్న చేనేత కార్మికులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చేనేత కార్మికులకు ముద్ర లోన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కామర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు కుమార్, పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు కామార్తి లక్ష్మన్న, ఉపాధ్యక్షులు కునే కృష్ణ, పట్టణ కార్యదర్శి కాలప్ప డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో 50 మంది చేనేత కార్మికులతో బ్యాంకుల వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ముఖ్యంగా చేనేత జిల్లా కార్యదర్శి కామర్తి రాజు, చేనేత జిల్లా కమిటీ సభ్యుడు కుమార్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ముద్ర రుణాల కొరకు అర్జీలు పెట్టి కొన్ని నెలలు కావస్తు నప్పటికైనా బ్యాంక్ అధికారులు స్పందించి చేనేత కార్మికులకు పూచికత్తు లేకుండా లక్ష రూపాయల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంకు, ఆంధ్ర ప్రగతి బ్యాంకు, యూనియన్ బ్యాంకు, కెనరా బ్యాంకుల మేనేజర్లను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా కమిటీ సభ్యులు శీను, తిమ్మప్ప, వెంకటేశులు, ఎల్లప్ప, తదితరులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామ వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపన చెప్పాలని గ్రామ, వార్డు వాలంటీర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన చిప్పగిరిలో బుధవారం నాడు మండలంలోని గ్రామ, వార్డు వాలంటీర్లు నిరసనలు తెలిపారు. వీరికి ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, చిప్పగిరి సర్పంచ్ గోవిందరాజులు, వైసిపి కన్వీనర్ ఏరూరు రంగస్వామి సంఘీభావం తెలుపుతూ స్థానిక పోలీస్ స్టేషన్లో పవన్ కళ్యాణ్‌పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ సర్కిల్ యందు ప్లేకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణ మాట్లాడారు. అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న వైసిపి నాయకులు శ్రీధర్, వెంకటేశు, అజయ్, సేకన్న, సతీష్, బాలకృష్ణ గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మాలమహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు సి. రంగయ్య అన్నారు. నందవరం మండలంలోని హాలహర్వి గ్రామానికి చెందిన మాల వసంత, మాల జయమ్మ కుమారుడు మాల మధు అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం జిల్లా నాయకులు మల్లేష్ ఆధ్వర్యంలో రంగయ్య కార్యకర్తలతో స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంత్యక్రియలకు హాలహర్వి సర్పంచ్ ఆకుల తిమ్మప్ప చేతుల మీదగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో హాలహర్వి సర్పంచ్ తిమ్మప్ప, జై భీమ్ యువదళం నాయకులు నర్సింహా, రాము, బలరాం, రఘు, దైవందిన్నె నర్సింహా, గుండు నర్సింహా దామోదర్ మాలమహానాడు కార్యకర్తలు కాశీనాథ్, గోరంట్ల చిన్న గోరంట్ల సేకన్నా రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కెజిబివి స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - హొళగుంద

హొళగుంద కెజిబివి స్పెషల్ ఆఫీసర్‌గా దివ్యభారతి వాల్మీకి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉండి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యాయుల కొరత తీర్చడానికి కొత్త ఉపాధ్యాయులు త్వరలో వస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇళ్లు మంజూరు చేయండి..

ప్రజాశక్తి - దేవనకొండ

తనకు నూతన గృహం మంజూరు చేయాలని స్థానిక గృహ నిర్మాణ కార్యాలయం ముందు పి. కోటకొండ గ్రామానికి చెందిన వికలాంగుడు తెలుగు సుంకన్న బుధవారం ఆందోళన చేశారు. సుంకన్న మాట్లాడుతూ వ్యవసాయ ఆధారంతో కుటుంబాన్ని పోషిస్తున్నానని, రెండేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలతో, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల పండక అప్పుల ఊబిలో కూరుకు పోయామని అధికారులు స్పందించి నూతన గృహము మంజూరు చేయించి బిల్లులు ఇచ్చి ఆదుకోవాలని కోరాడు.

నేడు పెద్దకడబూరు వైస్ ఎంపీపీ ఎన్నిక

ప్రజాశక్తి -పెద్దకడబూరు

పెద్దకడబూరు మండలానికి సంబంధించిన వైస్ ఎంపీపీ ఎన్నిక గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు బుధవారం విలేకరులకు తెలిపారు. మండలంలో ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులందరూ పాల్గొని వైస్ ఎంపీపీ ఎన్ని కోవడం జరుగుతుందన్నారు. మెజారిటీ సభ్యులు మద్దతు తెలిపిన వారికి వైస్ ఎంపీపీగా ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.183/2022 ఇన్ ఓ.యస్.నెం.559/2022

యస్.నాగమ్మ వగైరా. ...వాదులు/అర్జీదారు

-ఎదురి-

ఎ.నవీన్‌కుమార్ తండ్రి బొజ్జిరెడ్డి,
వ్యాపారం,మిలిటరీకాలనీ, నందనపల్లె పోస్టు,
రుద్రవరం గ్రామం,కర్నూలు మండలం
కర్నూలు జిల్లా.
...ప్రతివాది/రెస్పాండెంటు

రెస్పాండెంటు (ప్రతివాదికి) నోటీసులు

పైనెంబరు దావాలో వాదులు, ప్రతివాది కాని అతని మనుష్యులుగాని దావా షెడ్యూలు ఆస్తిలో ప్రవేశించకుండా ఉండులాగున పర్మనెంటు ఇంజక్షన్ ఉత్తర్వుకోరి దావా దాఖాలు చేసినాడు. మరియు తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వుకోరి అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 26-7-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:
కర్నూలు జిల్లా కర్నూలు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, మిలిటరీకాలనీ,రుద్రవరం మజార నందనపల్లె గ్రామంలోని ఆస్తి వివరం.
సర్వే.నెం.689/2డి ఎకరం.0.55 సెంట్లు,
సర్వే.నెం.690/1ఎ ఎకరం.0.61 సెంట్లు,
సర్వే.నెం.752/2ఎ ఎకరం.0.42 సెంట్లు,
మొత్తం ఎకరాలు.1.58 సెంట్లు
తూర్పు : పబ్లిక్ రోడ్డు
పడమర : కె.సి.కెనాలు
ఉత్తరం : దిబ్బలు మరియు గుంతలు
దక్షిణం : బాబా మొహిద్దీన్ సాహెబ్ భూమి

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 26-7-2023

యం.ఆర్.క్రిష్ణ,
అర్జీదారుల పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.559/2022

యస్.నాగమ్మ వగైరా. ...వాదులు

-ఎదురి-

ఎ.నవీన్‌కుమార్ తండ్రి బొజ్జిరెడ్డి,
వ్యాపారం,మిలిటరీకాలనీ, నందనపల్లె పోస్టు,
రుద్రవరం గ్రామం, కర్నూలు మండలం,
కర్నూలు జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పైనెంబరు దావాలో వాదులు,ప్రతివాది దావా షెడ్యూలు ఆస్తిలో ప్రవేశించకుండా వాదుల హక్కుకు భంగం కలిగించకుండా పర్మనెంటు ఇంజక్షన్ ఇప్పించమని కోరుతూ మరియు దావా ఖర్చులు ఇప్పించమని దావా దాఖాలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 26-7-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:
కర్నూలు జిల్లా కర్నూలు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, మిలిటరీకాలనీ,రుద్రవరం మజార నందనపల్లె గ్రామంలోని ఆస్తి వివరం.
సర్వే.నెం.689/2డి ఎకరం.0.55 సెంట్లు,
సర్వే.నెం.690/1ఎ ఎకరం.0.61 సెంట్లు,
సర్వే.నెం.752/2ఎ ఎకరం.0.42 సెంట్లు,
మొత్తం ఎకరాలు.1.58 సెంట్లు
తూర్పు : పబ్లిక్ రోడ్డు
పడమర : కె.సి.కెనాలు
ఉత్తరం : దిబ్బలు మరియు గుంతలు
దక్షిణం : బాబా మొహిద్దీన్ సాహెబ్ భూమి

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 26-7-2023

యం.ఆర్.క్రిష్ణ,
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.పి.నెం.12/2022

కె.ప్రకాష్. ...అర్జీదారు

-వర్సెస్-

ఇ.పి.పద్మావతి మరియు వగైరా. ...రెస్పాండెంట్లు

3వ,రెస్పాండెంట్‌కు నోటీసు అండర్ సెక్షన్ 6,9 మరియు 13 ఇన్‌సాల్‌వెన్సి ప్రకారం నోటీసు

ఇ.మానస తండ్రి లేటు ఇ.ఉమాకాంతశెట్టి,
కేరాఫ్ ఆర్.సంతోష్‌కుమార్, ఇంటి.నెం.40-808-జె,
శ్రీనివాససదన్, విజయ డైరిమిల్కు, కర్నూలు.

పై నెంబరులో ఐ.పిలో అర్జీదారు తనను దివాళాదారు 1 నుండి 3 రెస్పాండెంట్లను దావాళా దార్లుగా తీర్మానించమని 7-10-2021 వ తేదిన 1 నుండి 3 రెస్పాండెంట్లు 4వ రెస్పాండెంటు పేర వ్రాయించి ఇచ్చిన విక్రయ దస్తావేజును రద్దు చేయమని (బి.షెడ్యులు ఆస్తిని) 3అఫీషియల్ రిసీవర్‌ను వేసి సదరు ఆస్తిని స్వధీనం చేయమని సదరు 1 టు 3 రెస్పాండెంట్ల ఆస్తిని వేలం వేసి రెస్పాండెంట్లకు లాభం చేకూర్చమని 1 టు 3 రెస్పాండెంట్లకు రావలసిన మొత్తం రూ.13,05,000/-లు ఇందుపైన 18% ప్రకారం వడ్డీతో ఇప్పించమని మరియు ఐ.పి.ఖర్చులు ఇప్పించమని అర్జీదార్లు ఐ.పి.దాఖాలు చేసినారు. ఇందుపైన 3వ రెస్పాండెంటుకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 28-07-2022వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

బి.షెడ్యూలు ఆస్తి :-
కర్నూలు జిల్లా కర్నూలు గ్రామం కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్‌లో శ్రీనివాసనగర్ సర్వే నెం.126 ప్లాటు నెం.2 ఇంటి,నెం.40/808-హెచ్-7-1 మరియు ఇంటి.నెం.40/808-హెచ్-7-21,2వ అంతస్తు మొత్తం విస్తీరణం 400 చ.గజాలు.
తూర్పు : 30 అడుగుల రోడ్డు పడమర : షఫీర్ ప్లాటు
ఉత్తరం : ప్లాటు నెం.1దక్షిణం:3వ నెంబరు ప్లాటు.
తూర్పు :44.1/2 అడుగులు. పడమర : 45.1/2. అడుగులు ఉత్తరం :80.1/2 అడుగులు.దక్షిణం:79 అడుగులు.
క్రింది అంతస్తు 2040.8,చ.అ, అర్.సి.సితో కట్టబడినది.
1వ అంతస్తు 2194.07,చ.అ, అర్.సి.సితో కట్టబడినది.
2వ అంతస్తు 2350.76,చ.అ, అర్.సి.సితో కట్టబడినది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 28-7-2022

యన్.శ్రీనివాసరెడ్డి,
అర్జీదారు తరుపు న్యాయవాది,
కర్నూలు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఆటో ఆగితే కుటుంబం పస్తులే..

- ఖర్చులు ఎక్కువ.. ఆదాయం తక్కువ..
- ఇబ్బందుల్లో ఆటో డ్రైవర్లు

ప్రజాశక్తి - చాగలమర్రి

వారు స్టీరింగ్ పడితేనే వారి కుటుంబం కదులుతుంది. ఆటో స్టార్ట్ చేస్తేనే పిల్లల చదువులు సాగుతాయి.. నిరంతరం రోడ్డుపైన తిరిగితేనే అమ్మా, నాన్నలకు వైద్యం అందుతుంది... ఆటో రయ్‌మని రోడ్డుపై పరిగెడితేనే ప్రయాణికులు గమ్యాన్ని చేరుకోగలరు. అయితే వీరి ఆటో ఒకరోజు ఆగితే వారి కుటుంబం పస్తులు ఉండాల్సిందే. కుటుంబాలను వదిలి ఎండనక, వాననక, దుమ్ము, కాలుష్యం లెక్క చేయకుండా రోజంతా కష్టపడేది ఆటో కార్మికులే. అలాంటి ఆటో కార్మికులు ఒక్క రోజు ఆటో

కేరళ ఆసుపత్రి వద్ద నిలిచి ఉన్న ఆటోలు

కదలకపోయినా కుటుంబం పస్తుండాల్సిందే..

బస్సు సర్వీసు లేని కొన్ని గ్రామాలకు ఆటోలే ప్రధాన ప్రయాణ సాధనం. పట్టణంలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లాలంటే ముందుగా గుర్తొచ్చేది ఆటో. ప్రయాణానికి కీలకంగా మారిన ఆటోలు నడిపే వారి జీవనం మాత్రం అంతంత మాత్రమే. రోజంతా కష్టపడినా ఖర్చులు పోనూ రూ.200 నుంచి రూ.300 ఆదాయం వస్తుంది. ఏ రోజు ఆటో ఆగినా ఆ రోజు జీవనం భారమే. వారికి కష్టం ఎక్కువ ఆదాయం తక్కువగా మారింది. ఆటోల సంఖ్య గణనీయంగా పెరిగింది. పోటీతత్వం ఎక్కువగా ఉంది. చాగలమర్రి పట్టణంలో మూడు ప్రాంతాలలో ఆటో స్టాండ్‌లు ఉన్నాయి. ఇక్కడ దాదాపు 200 మంది కార్మికులు ఉంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటో నడుపుతారు. వీరు ప్రయాణికులతో పాటు విద్యార్థులు, రోగులు, వృద్ధులకు సేవలు అందిస్తుంటారు. ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతకు ఆటో డ్రైవింగ్ ఒక ఉపాధిగా మారింది. ఆటో నడపడమే వృత్తిగా భావిస్తున్నారు. తద్వారా వచ్చే సొమ్ముతో తనపై ఆధారపడిన వారిని పోషిస్తూ వారి అవసరాలను తీరుస్తున్నారు.

అధికారుల వేధింపులు

ఆటో నడిపే డ్రైవర్లకు పలు శాఖల అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయి. రవాణా అధికారులు చలానాలతో ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిరుద్యోగ యువతకు ఉపాధి నిచ్చే ఆటోలను నిలుపుకోవడానికి స్థలం లేక అవస్థలు పడుతున్నారు. డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జీలు, ఆటో డ్రైవింగ్ అర్హతను బట్టి ఇవ్వాలని ఆటో డ్రైవర్లు కోరుతున్నారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి

ఆటో డ్రైవర్ సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి ఆటో వర్కర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి కుల మతాలకు అతీతంగా రుణాలు ఇవ్వాలి. ఆటో కార్మికులకు ఉచిత వైద్యం అందించాలి. యూనిఫాం ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలి. బ్యాడ్జి కలిగి 50 ఏళ్లు దాటిన డ్రైవర్లకు నెల నెలా పెన్షన్, ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇవ్వాలి.

- హుస్సేన్ మియా, ఆటో కార్మికుడు.

ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలి

ప్రస్తుతం నిత్యవసర కుటుంబ ఖర్చులు బాగా పెరిగాయి. ఖర్చులకు తగ్గట్టు ఆదాయం పెరగడం లేదు. ఆటో కార్మికుల సంఖ్య బాగా పెరుగుతోంది. ఆటో స్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు ఆటో స్టాండ్ ఏర్పాటు చేస్తే మేలు.

- నాగరాజు ఆటో కార్మికుడు.

జీవనం కష్టంగా ఉంది

ఎన్నో ఏళ్లుగా ఆటో కార్మికుడిగా పని చేస్తున్నాను. ఇబ్బందులు తప్పవు. రోజురోజుకు పెరుగుతున్న డీజిల్, పెట్రోల్ ధరలతో మరింత భారంగా జీవనం సాగుతోంది. ప్రభుత్వం ఆటోవాలాలకు సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలి.

- ముల్లా అబ్దుల్ గౌస్, ఆటో కార్మికుడు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ వైద్య, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సీజనల్ వ్యాధుల అప్రమత్తతపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభమైన నేపథ్యంలో ప్రతిరోజు క్లోరినేట్ చేసిన తాగునీటినే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్, పంచాయత్ అధికారులను ఆదేశించారు. గ్రామ, పట్టణ వీధుల్లోని లోతట్టు ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉండే నీటిలో ఆయిల్ బాల్స్ వేసి కలుషిత ప్రభావాన్ని అరికట్టాలన్నారు. జిల్లాలో ఉన్న 775 ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులను ప్రతి నెలా 5వ తేదీ, 20వ తేదీలలో శుభ్రపరచడంతో పాటు సంబంధిత తేదీలను బోర్డుపై ప్రదర్శించాలన్నారు. తాగునీటిని క్లోరినేట్ చేసి, నీటిని సరఫరా చేసిన సమయాలకు సంబంధించిన రిజిస్టర్, చేతిపంపులు, పైప్లైన్‌లకు సంబంధించిన అస్సెస్ట్ రిజిస్టర్, ఓహెచ్ఆర్ఎస్ క్లీనింగ్ అమలు తేదీ రిజిస్టర్ తదితరాలను ఖచ్చితంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిపిఒ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 460 వాటర్ ప్లాంట్లలో సురక్షిత మంచి నీటి టెస్టులు నిర్వహించి నిబంధనల మేరకు సరఫరాకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నంద్యాల పట్టణంలో పారిశుధ్యం మెరుగుదలపై శానిటరీ ఇన్స్పెక్టర్‌కు ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న 38 సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, 36 బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు, 16 గిరిజన వసతి గృహాల్లో పని చేయని ఆర్వో ప్లాంట్లను గుర్తించి మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో పనిచేయని ఆర్ఓ ప్లాంట్ల మరమ్మత్తులకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించిన కిట్స్, వైద్య సామాగ్రి, మందులు ప్రతి మెడికల్ ఆఫీసర్ దగ్గర అందుబాటులో ఉంచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ ఆర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా.జప్రుల్ల, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, అన్ని మండలాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

రైల్వే అధికారులు

సిసిఆర్‌సి కార్డులు తీసుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి టి.మోహన్ రావు

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి టి.మోహన్ రావు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో చిన్న, సన్నకారు రైతులు ఇతరుల నుండి భూములను కౌలుకు తీసుకుని సాగు చేసుకుంటున్న కౌలు రైతులకు కౌలు పత్రాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి టి.మోహన్ రావు తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు 12,890 సీసీఆర్‌సి కార్డులు లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 10,500 సిసిఆర్‌సి కార్డులు కౌలు రైతులకు మంజూరు చేశామన్నారు. పంట నమోదుకు, బ్యాంక్ రుణాలకు, పంట నష్ట పరిహారం కోసం, ఈ క్రాఫ్ ఇన్సూరెన్స్, అధిక వర్షాల వలన జరుగు పంట నష్టంకు పరిహారం పొందాలంటే ఈ కార్డులు అవసరమన్నారు. కౌలు రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కౌలు రైతులు ఆయా గ్రామాల్లోని ఆర్‌బికెల్లో వ్యవసాయ అధికారులను, విఆర్ఒలను సంప్రదించి కార్డులను పొందాలని సూచించారు.

ఆర్‌బికెల ద్వారా ఎరువులు : రైతులకు ఆర్‌బికెల ద్వారా ఎరువులను అందజేయాలనే లక్ష్యంతో గ్రామ సచివాలయం గోడౌన్‌లను అర్బికేలకు అప్పగించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే జిల్లాలో ఉన్న 199 నూతన సచివాలయ గోడౌన్‌లను ఆర్‌బికేలకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. రెండు, మూడు రోజుల్లో ఐపిఎల్, సిఐఎల్ కంపెనీల ఎరువులు వెయ్యి మెట్రిక్ టన్నులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్‌బికెలోల యూరియా 1,761 మెట్రిక్ టన్నులు, డిఎపి 2,500 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 800 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

ప్రజలకు దారి వదలాలి : సిపిఎం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని నూనెపల్లిలోని రైల్వే ట్రాక్ దారిని రైల్వే అధికారులు మూసివేయడాన్ని సిపిఎంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రజలు నడవడానికి దారి వదలాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు, నాయకులు సీనియర్ న్యాయవాది శ్రీనివాసమూర్తిలు రైల్వే అధికారులు మూసివేసిన రైల్వే ట్రాక్ దారిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనెపల్లి రైల్వే ట్రాక్ దారి నంద్యాలకు వచ్చే 40 గ్రామాల ప్రజలకు అది ఒక దిక్సూచి అన్నారు. ఈ దారి వెంట కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, గోస్పాడు, మహానంది తదితర మండలాల నుంచి నిత్యం వేలాది మంది ప్రజలు తిరుగుతూ ఉంటారన్నారు. రైల్వే ట్రాక్ దారిని నమ్ముకుని చిన్న వ్యాపారస్తులు, ఆటో కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు రైల్వే అధికారులు ప్రజలకు ఎటువంటి మార్గం చూపించకుండా, ట్రాక్ దారిని మూసి వేయడం అన్యాయమన్నారు. నూనెపల్లి ప్రజలు కూడా గతంలో బ్రిడ్జి కట్టకముందు నుంచి అదే రైల్వే ట్రాక్ దారి వెంట కార్యక్రమాలు చూసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. గతంలో కూడా రైల్వే అధికారులు ఎన్నోసార్లు ఆ దారిని మూసివేయాలని

రైల్వే ట్రాక్ దారి ముసివేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

చూడగా సిపిఎంగా పోరాటాలు చేయగా మనుషులను నడవడానికి దారిని కొనసాగించారన్నారు. అయితే రైల్వే అధికారులు రెండు రోజుల క్రితం రైల్వే ట్రాక్ లైన్‌మాన్‌ను ఇద్దరు వ్యక్తులు ఎవరో కొట్టారని, దాన్ని అడ్డం పెట్టుకొని దారి మూసివేయడం రైల్వే పోలీస్ అధికారుల చేతకానితనానికి ఇదొక నిదర్శనమన్నారు. తప్పు చేసిన వారిని శిక్షించాలి కానీ రైల్వే ట్రాక్ దారిని మూసివేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. ఇక్కడ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని ఎన్నోసార్లు రైల్వే అధికారులను సిపిఎంగా కోరినా నిర్మించడం లేదన్నారు. కావున ఇక్కడ ట్రాక్ దారిని మూసి వేయకుండా రైల్వే అధికారులు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ బ్రిడ్జి నిర్మించేంతవరకు రైల్వే అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైల్వే ట్రాక్ పాతదారిని కొనసాగించాలని, ఈ సమస్యలపైన ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించాలని కోరారు. లేనిపక్షంలో సిపిఎంగా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రవి ప్రసాద్, శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో పట్టపగలే చోరీకి యత్నం

ప్రజాశక్తి - అవుకు

అవుకు పట్టణంలోని రాజవీధిలో ఉన్న కోదండ రామాలయంలో పట్టపగలే దుండగులు చోరీకి యత్నించిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలు.. సాయంత్రం ఐదు గంటల నుండి ముగ్గురు దొంగలు ఆలయ పరిసర ప్రాంతంలో తచ్చాడడం స్థానికులు గమనించారు. అంతలోనే ముగ్గురు దేవాలయంలోనికి వెళ్లి అక్కడ ఉన్న హుండీని పెకిలించే సమయంలో శబ్దాలు రావడంతో స్థానికులు గట్టిగా కేకలు వేశారు. దీంతో దొంగలు పారిపోయే ప్రయత్నం చేశారు. స్థానికులు వారిని వెంబడించగా అందులో ఒక మైనర్ బాలుడిని పట్టుకున్నారు. ఈ విషయాన్ని వెంటనే అవుకు ఎస్సై నరేంద్రకు సమాచారం తెలపగా వెంటనే ఇద్దరు కానిస్టేబుల్‌లను పంపించగా బాలుడిని తీసుకెళ్లారు. గతంలో కూడా కన్యకా పరమేశ్వరి ఆలయంలో దొంగలు పడి సుమారు పది లక్షల మేర నగలను దోచుకెళ్లారు.

రక్తదానం చేసిన వారికి పత్రాలను అందజేస్తున్న వైసిపి మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి

రక్తదానం చేసి ప్రాణదాతలుకండి : వైసిపి

ప్రజాశక్తి - బనగానపల్లె

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదానం చేసిన యువకులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి అవసరమైన వారికి గ్రూపు సంబంధించిన రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటివారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. ఫ్రెండ్ బ్లడ్ గ్రూప్ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలు అమోఘమని, యువకులు సమాజంలో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి, సభ్యులు ముజీబ్, సాయిరాం, దాదాపీర్, రామక్రిష్ణ, సందీప్, మహమ్మద్, అత్తార్ ఆరిఫ్, జావీద్, శివ, నగేష్, జహీర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ ప్రవేశాలకు రెండో విడత దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో రెండవ విడత ప్రవేశాలకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ బుధవారం తెలిపారు. ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, డీజిల్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్కండిషనింగ్, వెల్డర్, తదితర కోర్స్‌లకు ఈ నెల 12 నుండి 31వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు iti.ap.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ దరఖాస్తు ప్రింట్ తీసుకోని ఒరిజినల్ సర్టిఫికెట్స్ (ఎస్ఎస్సి, క్యాస్ట్, ఆధార్) తో నంద్యాల ప్రభుత్వ ఐటిఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. లేకుంటే మెరిట్ జాబితాలో అభ్యర్థుల పేర్లు పొందుపరచరని అన్నారు. **బేతంచెర్ల :** బేతంచెర్ల పట్టణంలోని ఐటిఐ కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు ఈ నెల 31వ తేదీ అని ఐటిఐ ప్రిన్సిపల్ డబ్ల్యూ.రాజశేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ దరఖాస్తులు https:iti.ap.gov.in పోర్టల్‌లో చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్రంలోని యూనివర్సిటీలలో జీవో 110 ప్రకారం కాంట్రాక్ట్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని కెవిపిఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు వి.యేసురత్నం, జిల్లా నాయకులు పాతకోట భాస్కర్, ఎపి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఎం.నరసింహ నాయక్, మాలమహానాడు సీనియర్ నాయకులు మల్లె ఎలీషా, పాతకోట రమేష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సుదర్శన వర్మ స్మారక భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దళితులు మా బంధువులని చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళిత నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 25 యూనివర్సిటీలలో కాంట్రాక్ట్ లెక్చరర్ పోస్టులను ఎస్సీలకు 16 శాతం, ఎస్టిలకు 6 శాతం రిజర్వేషన్ ప్రకారం ఇవ్వాలని జీవో 110 ఉన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు ఇష్టానుసారంగా భర్తీ చేస్తూ దళితులకు రావాల్సిన ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దళితులు, గిరిజనుల పట్ల ఏమాత్రం ప్రేమాభిమానాలు ఉన్నా 110 జీవోని అమలు చేసి కాంట్రాక్టు లెక్చరర్ల భర్తీలో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న వి.యేసురత్నం

శుద్ధ జల కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చింతకుంట్ల గ్రామంలోని గంగుల ప్రతాప్ రెడ్డి కాలనీలో కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ గంట వెంకటసుబ్బారెడ్డి బుధవారం ప్రారంభించారు. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు శుద్ధ జల కేంద్రం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయగా అందుకు అవసరమైన గదిని మహాలక్ష్మి సంస్థల అధినేత రంగేశ్వర్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి శుద్ధ జలాన్ని అందుబాటులో తెచ్చిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారికి రంగేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, జయ గోపాల్ చిత్ర, డాక్టర్ వెంకటేశ్వర్లు, గోవిందరాజులు, ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ ఏడిఏ రామ్మోహన్ రెడ్డి, ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, టెక్నికల్ ఏఈ నాగేంద్రప్రసాద్, శాస్త్రవేత్త మంజునాథ్, ఆళ్లగడ్డ డీలర్ల సంఘం అధ్యక్షులు శివరామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోరమాండల్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వెయ్యి మంది రైతు బిడ్డలకు ఉపకార వేతనాలు : కోరమండల్ సంస్థ వ్యాపారంలోనే కాక పలు సంక్షేమ సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నదని సంస్థ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి తెలిపారు. గ్రామ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త ఇంజేటి రంగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రైతు అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ బాలికల ప్రతిభ పురస్కారం కింద ప్రతి ఏటా వెయ్యి మంది అర్హులైన విద్యార్థినులను గుర్తించి వారికి ఉన్నత చదువుల కోసం స్కాలర్‌షిప్‌లను అందించి చేయూతనిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ పంటలకు మోతాదుకు మించి ఎరువులు, పురుగుమందులు వాడరాదని సూచించారు.

శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి

సమస్యల పరిష్కారానికే గడప గడప : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని సింగవరంలో వైసిపి నాయకులు లింగాల బురుగయ్య, లింగాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో, రామాపురంలో సర్పంచ్ బి.పుల్లయ్య, వైసిపి యువ నాయకుడు దీప్ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, ఏపీసిడిపిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు దేసు వెంకట్రాంరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ పుల్లారెడ్డి, ఎంపిటిసి రామయ్య, నాయకులు చక్రపాణి, పుల్లయ్య, సర్పంచులు మరల మహేశ్వర్ రెడ్డి, కోటేష్ యాదవ్, తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, హౌసింగ్ ఏఈ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల పట్టణంలోని అల్లా ప్రకాష్ దర్గా, డ్రైవర్స్ కాలనీలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చలం రెడ్డి, ఎంపీపీ నాగభూషణం రెడ్డి మాట్లాడారు. ప్రజలకు నవరత్నాల సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో బేతంచర్ల మండలంలో అన్ని గ్రామాలకు లింకు రోడ్లు, బేతంచెర్ల పట్టణం మీదుగా హైవే రోడ్డు కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు సాగుతున్నాయని తెలిపారు. ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు ముర్తుజావలి, కోడే వెంకటేశ్వర్లు, గూని నాగరాజు, తిరుమలేశ్వర్ రెడ్డి, కృష్ణుడు, రమణ, ఎద్దులన్న, రామనాయుడు, చంద్రశేఖర్, భాస్కర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూరు : రామాపురంలో గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

టిడ్కో గృహాల దగ్గర సెల్ఫీ దిగుతున్న మాజీ ఎమ్మెల్యే భూమా, నేతలు

నంద్యాలలో టిడిపి చైతన్య రథయాత్ర

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర బుధవారం నంద్యాల పట్టణంలో కొనసాగింది. నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసం నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి నంద్యాల నియోజకవర్గంలోని ప్రథామనందీశ్వర స్వామి దేవస్థానంలో వినాయకుని గుడి, శివాలయం గుడిలలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, చైతన్య రథం బస్సులో ఉమ్మడి జిల్లా నాయకులతో కలిసి ప్రయాణించారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేసిన నందమూరి నగర్ వెళ్లే రహదారిలో కుందూ నదిపై బ్రిడ్జి, టిడ్కో గృహాలు, ఎన్టీఆర్ షాదీఖానా, పంప్ హౌస్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి భూమా బ్రహ్మానంద రెడ్డి, మాండ్ర శివనంద రెడ్డి, లాయర్ రామచంద్రరావులు సెల్ఫీ తీసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల పట్టణ, మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

డోన్ పట్టణ సిఐకి ఘన సన్మానం

ప్రజాశక్తి-డోన్ : డోన్ పట్టణ సీఐ శేషయ్య బదిలీ అయిన సందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏఈ నాగరాజు గౌడ్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఈ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ సిఐ నంద్యాల జిల్లాకి ఆదర్శంగా డోన్ పట్టణంలో ప్రజలకు సేవలను అందించారని, పార్టీలకతీతంగా ప్రజలకు పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల డివిజన్ మహిళా విభాగ అధ్యక్షురాలు వనం లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

సిఐ శేషయ్య ను సన్మానిస్తున్న ఏఈ నాగరాజు గౌడ్

ప్రజాశక్తి
www.prajasakti.com

మాట్లాడుతున్న హుండాయ్ కంపెనీ ప్రతినిధులు

అడవి బిడ్డల అభివృద్ధికి కృషి

- హుండాయ్ మోటర్ ఇండియా కంపెనీ ప్రతినిధి రోహిత్

ప్రజాశక్తి - మహానంది

అడవి బిడ్డల కుటుంబాల ఆర్థిక అభివృద్ధిలో తమ వంతు సహకారం అందిస్తూ ఎల్లవేళలా ముందుంటామని హుండాయ్ మోటర్ ఇండియా కంపెనీ ప్రతినిధి రోహిత్ అన్నారు. విఆర్వో సంస్థ ద్వారా బోర్లు వేయించినట్లు వీఆర్వో సంస్థ డైరెక్టర్ నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని మహానంది గ్రామంలోని చెంచులక్ష్మి గూడెంలో హుండాయ్ మోటార్ ఇండియా కంపెనీ ప్రతినిధి రోహిత్ గూడెంలోని 30 మంది గిరిజన రైతులతో కలిసి గూడెంలో వేసుకున్న మామిడి, నిమ్మ, జామ మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా విఆర్ఓ సంస్థ డైరెక్టర్ వి.నరసింహ రెడ్డి మాట్లాడుతూ గిరిజన పొలాల్లో మొక్కలతో పాటు, బోర్లు వేయించి, డ్రిప్ పరికరాలను అందించామన్నారు. గిరిజనుల కుటుంబాల అభివృద్ధి కోసం హుండాయ్ మోటార్ ఇండియా కంపెనీ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ రామ్మోహన్ రెడ్డి, సిఓ పోలయ్య, చెంచు గూడెం ప్రెసిడెంట్ చలంశ్రీను, గూడెంలోని చెంచు రైతులు పాల్గొన్నారు.

టిడిపి నియోజకవర్గ పరిశీలకులుగా కనుమూరి బాజీ చౌదరి

ప్రజాశక్తి - బనగానపల్లె

బాజీ చౌదరి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకులుగా మాజీ రైల్వే బోర్డు మెంబర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి ని నియమించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల వరకు నియోజకవర్గ పరిశీలకులుగా బాజీ చౌదరి వ్యవహరిస్తారనిమాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బాజీ చౌదరి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డితో కలిసి నియోజకవర్గంలో సమన్వయం చేసుకుంటూ పార్టీ గెలుపునకు పని చేస్తానన్నారు. బిసి జనార్దన్ రెడ్డి గెలుపే ప్రధాన లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. నెలలో 8 రోజులు నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉండాలని నియోజకవర్గ ఇన్చార్జితో కలిసి పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని అధిష్టానం సూచించినట్లు తెలిపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - పాములపాడు : మండలంలోని తుమ్మలూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు పాములపాడు ఎస్సై అశోక్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న బోయ దుర్గయ్య, పింజారి మాసుం, బస్తిపాడు వెంకటయ్య, వడ్ల భాస్కరాచారి, కమ్మరి రవిలను అరెస్టు చేసి, వారి నుండి రూ.7,150 నగదు, 52 పేక ముక్కలను సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఖాజా, అశ్వాక్, యాగంటి పాల్గొన్నారు.

సత్యాగ్రహ మౌన దీక్షలో పాల్గొన్న శంసుల్ హక్

బిజెపిని చిత్తుగా ఓడించాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాబోయే ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి, ఆళ్లగడ్డ కోఆర్డినేటర్ శంసుల్ హక్ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీపై రాజకీయ కక్ష సాధింపునకు నిరసనగా ఏపిసీసీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, నంద్యాల జిల్లా అధ్యక్షులు జంగటి లక్ష్మీ నరసింహ యాదవ్ పిలుపుమేరకు బుధవారం విజయవాడలోని ధర్నా చౌక్‌లో సత్యాగ్రహ మౌన దీక్ష కార్యక్రమంలో శంసుల్ హక్‌తో పాటు ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ బాషా, డిసిసి ఉపాధ్యక్షులు గంధం మల్లేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోలీసులను, న్యాయ వ్యవస్థలను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ నాయకుల మీద, ప్రతిపక్షాల మీద కేసులు పెట్టి అధికారం చలాయిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం తగదు

ప్రజాశక్తి - కొత్తపల్లి

ప్రజల ప్రాణాలతో విద్యుత్ అధికారులు చెలగాటమాడడం తగదని, సమస్యను తెలిపినా పట్టించుకోవడంలేదని మండలంలోని ఎం.లింగాపురం ఎస్టి కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఎస్టి కాలనీ వాసులు వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, గోవిందు, మల్లేశ్వరి మాట్లాడారు. ఎరుకలి కాలనీలో ఉన్న విద్యుత్ స్తంభం కూలేందుకు సిద్ధంగా ఉందని గత మూడు నెలల నుంచి విద్యుత్ శాఖ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. నిత్యం ప్రజలు తిరిగే ప్రదేశాల్లో విద్యుత్ స్తంభం కూలితే ప్రాణనష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్తగా వేయాలని కోరారు.

పండ్ల సాగుతో ఆర్థికాభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి - పాములపాడు

పండ్ల మొక్కల సాగుతో రైతులు ఆర్థికాభివృద్ధి చెందాలని ఉపాధి విచారణ నిర్ణీత సురేంద్ర కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని లింగాల, చెలిమిళ్ళ గ్రామాలలో ఆయన ఉపాధి పనులను పరిశీలించారు. పండ్ల మొక్కలకు తీస్తున్న గుంతలను పరిశీలించారు. కొలతల ప్రకారం గుంతలు తీసి ఉపాధి కూలీలు 250 రూపాయలు వేతనాన్ని పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు వందరోజుల పని పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విమలమ్మ పాల్గొన్నారు.

ఉపాధికూలీలతో మాట్లాడుతున్న దృశ్యం

'మధ్యాహ్న భోజన' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు కార్యదర్శి కెఎండి.గౌస్, యూనియన్ నాయకురాలు ఈశ్వరమ్మలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఎడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన పథకంలో చేస్తున్న కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రతి నెలా 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చార్జీలు 20 రూపాయల వరకు పెంచాలన్నారు. పథకానికి బడ్జెట్ పెంచాలని, ప్రమాదం బీమా సౌకర్యం కల్పించాలని, వంట చేసే సమయంలో అగ్ని ప్రమాదానికి గురయిన వారికి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, సామాజిక భద్రత కల్పించాలని, పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని, మౌలిక సదుపాయాలైన మంచినీరు, వంట పాత్రలు, గ్యాస్ స్టవ్ ప్రభుత్వమే ఇప్పించాలన్నారు. సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి కెఎండి గౌస్, ఈశ్వరమ్మ, సుశీలమ్మ, లత, కళావతి,లావణ్య, కళ్యాణి భవాని దేవి, తదితరులు పాల్గొన్నారు. **మిడుతూరు :** మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఎంఇఒ ఆఫీసులో చంద్ర కాంత్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు లింగస్వామి అధ్యక్షతన మండల కార్యదర్శి జి.నాగమణి, రమణమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల నాయకులు రమణమ్మ, పుల్లమ్మ, రామేశ్వరమ్మ, తిరుపతమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల : వినతిపత్రం అందచేస్తున్న నాయకులు, కార్మికులు

మిడుతూరు : వినతిపత్రం అందచేస్తున్న నాయకులు, కార్మికులు

జగన్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గద్దం రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

రాష్ట్రంలో జగన్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గద్దం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి 108 స్థానాలలో జెండాను ఎగురవేసి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శాశ్వతంగా అధికారాన్ని చేజిక్కించుకోగలమని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాదయాత్ర అంటూ రాష్ట్రం నలుమూలల ఎక్కడ ఎటువంటి వనరులు ఉన్నాయో తెలుసుకుని వాటిని అధికారంలోకి వచ్చాక దోచుకోవడం మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. వచ్చి రాగానే ప్రాజెక్టులను, రోడ్లను, ఆర్టీసీ వ్యవస్థను సమూలంగా మార్చి పడేస్తానంటూ అధోగతి పాలు చేశారన్నారు. తండ్రికి తగ్గట్టుగా మరో జలయజ్ఞంను చేస్తానని చెప్పి ఇంతవరకు ఒక్క చిన్న చెరువును కూడా నిర్మించలేదని, విద్యుత్ చార్జీలను పెంచి సామాన్య ప్రజల నడ్డిని విరిచారన్నారు. మద్యపాన నిషేధం తీసుకువస్తానంటూ చెప్పి ప్రతి వీధిలోను గవర్నమెంట్ సొంత మద్యపాన దుకాణాలను ప్రారంభించారన్నారు. రాష్ట్రంలోని యువత ఉపాధి అవకాశాలను కోల్పోయి దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు దగ్గరయ్యారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అమడాల మద్దిలేటి, మాజీ మార్కెట్ చైర్మన్ గద్దం నాగేశ్వర్ రెడ్డి, గద్దం అమర్నాథరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గద్దం రామకృష్ణారెడ్డి

జగనన్న సురక్షతో ఉచిత సేవలు : జెడ్పిటిసి

ప్రజాశక్తి - మహానంది

జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి ఉచితంగా ప్రభుత్వ సేవలు అందుతున్నాయని జెడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గాజులపల్లె గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో కలిసి గృహాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గాజులపల్లె గ్రామంలోని సచివాలయం-2లో జెడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగజ్యోతి ఆధ్వర్యంలో జగనన్న సురక్షపై సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి చౌటుపల్లె నరసింహులు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున, మాజీ ఎంపిటీసీ రమణ, వాలంటీర్లు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరంలాంటిదని మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా అన్నారు. పట్టణంలోని చాంద్ బడా, టెక్కే, సరస్వతి నగర్, ఎన్జీవో కాలనీలకు సంభందించి జగన్న సురక్షలో భాగంగా దరఖాస్తుదారులకు ధ్రువ పత్రాలను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్, కౌన్సిలర్లు, అధికారులు తదతరులు పాల్గొన్నారు.

మహానంది : మాట్లాడుతున్న ఎంపీడీవో శివ నాగజ్యోతి

వైసిపి నుండి టిడిపిలోకి సీనియర్ న్యాయవాది తులసిరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రముఖ సీనియర్ న్యాయవాది, వైసిపి నేత పి తులసి రెడ్డి ఆ పార్టీని వీడి టిడిపిలో చేరారు. తన స్వగ్రామం కొత్తపల్లి నుండి బుధవారం దాదాపు 200 వాహనాలతో నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని పార్నపల్లెలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నేత నారా లోకేష్ సమక్షంలో లాంఛనంగా చేరారు. నంద్యాల నియోజకవర్గంలో మంచి పేరున్న వ్యక్తిగా, ప్రముఖ న్యాయవాదిగా ఉన్న టి.తులసి రెడ్డి టిడిపిలో చేరడం ఆ పార్టీకి బలం చేకూరిందని ఆ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

టిడిపి క్యాంపు కార్యాలయంలో నారా లోకేష్ సమక్షంలో టిడిపిలోకి చేరుతున్న తులసి రెడ్డి

అన్ని పంటలకూ నష్టపరిహారం ఇవ్వాలి

- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి - ఆత్మకూర్

అన్ని రకాల పంటలకూ పంట బీమా నష్టపరిహారం ఇవ్వాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి సుధాకర్, ఏపీ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎన్ వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నల్లకాలువ రైతు భరోసా సచివాలయ అధికారికి రైతుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021, 22లో పంటల బీమా నష్టపరిహారం జిల్లాలో ప్రధానంగా మొక్కజొన్న, అన్ని రకాల పంటలకు పరిహారం ఇవ్వలేదన్నారు. నల్లకాలువ గ్రామ పొలిమేరలో అధిక సంఖ్యలో మొక్కజొన్న వేయగా బీమా పరిహారం ఏ ఒక్క రైతు బ్యాంకు ఖాతాలో ఇంతవరకు ఒక్క రూపాయి కూడా పడలేదన్నారు. కేవలం ఉల్లి, పత్తి పంటలకు 20 మంది రైతులకు మాత్రమే వచ్చాయని అధికారులు చెబుతున్నారని తెలిపారు. జిల్లాలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో పంటలు పండక, అప్పులు తీర్చలేక 150 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. అన్ని పంటలకు పంటల బీమా వర్తింపజేసి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు.కౌలు రైతులకు భూ యజమాని సంతకం లేకుండా కౌలు కార్డులు ఇవ్వాలన్నారు. మండలంలో సిద్దాపురం చెరువు పంట కాలువలను వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు కృష్ణమోహన్, రాముడు, రహంతుల్లా, తిమ్మయ్య, బాలన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అధికారికి వినతి పత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

మోటార్ సైకిల్ ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని కొండమాయపల్లె గ్రామ సమీపంలో ఉన్న చర్చి దగ్గర మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో వృద్ధుడు పెద్ద పార్శ తాయన్న (67) అక్కడికక్కడ మృతి చెందాడు. వివరాలు.. బుధవారం గ్రామంలోని రాంనగర్‌కు చెందిన తాయన్న గ్రామ సమీపంలో గేదె దూడలను పంట పొలాల్లో మేపుకుంటూ రోడ్డు దాటుతుండగా రుద్రవరం గ్రామానికి చెందిన వ్యక్తి మోటార్ సైకిల్ పై సిరివెళ్ల వైపు వెళ్తూ అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వృద్ధుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పరిశీలించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

పండ్ల తోటల సాగుపై అవగాహన కల్పించాలి : ఎపిడి

ప్రజాశక్తి - చాగలమర్రి

గ్రామాల్లో పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలని ఉపాధి హామీ ఏపిడి సాంబశివరావు సూచించారు. బుధవారం చాగలమర్రి ఎంపీడీవో కార్యాలయంలో టీఏ, ఎఫ్ఎల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పథకంలో పండ్ల తోటల సాగుపై 100 శాతం రాయితీ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. మొక్కలు నాటిన మొదలు మూడేళ్ల పాటు ఉపాధి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. 300 ఎకరాల్లో మామిడి, మునగ, చీని, నిమ్మకాయ, టెంకాయ, సపోటా తదితర పండ్ల సాగుకు లక్ష్యం కాగా 200 ఎకరాల్లో మొక్కలు నాటేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో నిర్మల, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏపిడి సాంబశివరావు

కేక్ కట్ చేస్తున్న యువ నాయకులు ఉగ్రసేనారెడ్డి

రాష్ట్రంలో అరాచక పాలన : టిడిపి

ప్రజాశక్తి - అవుకు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని టిడిపి మండల యువ నాయకులు ఉగ్రసేనారెడ్డి అన్నారు. టిడిపి జాతీయ నాయకులు యువ నేత నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర 2 వేల కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా బుధవారం మండలంలోని రామాపురం గ్రామంలో పార్టీ కార్యాలయం వద్ద టిడిపి జెండాను ఎగురవేసి కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.రామకృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, ఉప్పరి నాగరాజు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని చౌడేశ్వరి దేవస్థానం అభివద్ధికి భక్తులు విరాళం ఇచ్చినట్లు ఆలయ ఈవో రామానుజన్ తెలిపారు. బుధవారం మండలంలోని బత్తులూరుపాడు గ్రామానికి చెందిన పల్లె రాజేశ్వర రెడ్డి చౌడేశ్వరి ఆలయ అభివృద్ధికి 40,111 రూపాయలు, ఆలయ నిత్యాన్నదాన సత్రానికి రూ. 10 వేలు ఆలయ ఈవో రామానుజన్, మాజీ చైర్మన్ పి ఆర్ వెంకటేశ్వర రెడ్డిలకు నగదును అందజేశారు.

డోన్ పట్టణ సిఐగా ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి - డోన్

డోన్ పట్టణ సిఐగా ప్రవీణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలను కాపాడేందుకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్య కలాపాలను, నేరాలను కట్టడి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

త్వరలో నూతన బ్రిడ్జి నిర్మాణం

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని ముచ్చుమర్రి గ్రామం కెసి కెనాల్‌పై నూతనంగా బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు డిఇ రఘురాం రెడ్డి తెలిపారు. బ్రిడ్జి నిర్మాణానికి కావాల్సిన కొలతలను బుధవారం ఆయన వేశారు. ఆయన మాట్లాడుతూ కెసి కెనాల్ పై ఉన్న పాత బ్రిడ్జి శిథిలావస్థలో ఉండడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా నూతన బ్రిడ్జిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. రూ 1.46 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.

హైవే నుంచి మోడల్ స్కూలు రహదారికి గ్రీన్ సిగ్నల్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పాణ్యం మోడల్ స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కల నెరవేరింది. పాణ్యం మండలం సుగాలి మెట్ట వద్ద నేషనల్ హైవే నుంచి మోడల్ స్కూలు వరకు రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. రహదారి నిర్మించాలని మోడల్ స్కూలు విద్యార్థుల కోరిక మేరకు సిసి రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు డిఎంఎఫ్ నిధుల నుంచి విడుదల చేస్తూ జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఉత్తర్వులను జారీ చేశారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని డిఇఒ సుధాకర్ రెడ్డి తెలిపారు.

BEFORE THE AUTHORITY UNDER
EMPOYEES COMPENSATION ACT
AND THE ASSISTANT COMMISSIONER OF
LABOUR:KURNOOL
E.C.No.2/2023

షేక్. షేకున్ మరియు ఇతరులు. ...అప్లికెంట్లు

-ఎదురి-

1.కె.నాగేశ్వరరెడ్డి
2.శ్రీరామ్ జనరల్ ఇన్సరెన్స్ కో.యల్.టి.డి., కర్నూలు
...ఆపోజిట్ పార్టీలు

మొదటి ఆపోజిట్ పార్టీకి నోటీసులు

1.కె.నాగేశ్వరరెడ్డి తండ్రి కె.నారాయణరెడ్డి,
ఇంటి.నెం.4-86సి, పిన్నపురం గ్రామం,
ఆత్మకూర్ మండలం, నంద్యాల జిల్లా, ఎ.పి.

పై నెంబరు EMPOYEES COMPENSATION కేసులో అప్లికెంట్లు /అర్జీదారులు, మొదటి ఆపోజిట్ పార్టీ అయిన మీదగ్గర యస్.నూర్‌బాష లారి డ్రైవరుగా పనిచేస్తునాడు. తాను డ్యూటిలో ఉండగా గుండెపోటుతో కలకత్తాలో మరణించాడు. తన కుటుంబ సభ్యులు అయిన అప్లికెంట్లు /అర్జీదారులు, తమకు నష్టపరిహారం రూ.15,00,000/- లు, ఇందుపైన మరణించిన రోజు నుండి 12% p.a ప్రకారం వడ్డీ మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినారు ఇందులో మొదటి ఆపోజిట్ పార్టీ అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 25-7-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 25-7-2023

కెంగార కుమార్,
ఐ.అనంత రామ శాస్త్రీ
అప్లికెంట్లు పరం న్యాయవాదులు,
కర్నూలు.

విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

15న మంత్రి ఆర్కే రోజా రాక : వైసిపి

ప్రజాశక్తి - పగిడ్యాల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా ఈ నెల 15న నందికొట్కూరు పర్యటనకు వస్తున్నట్లు నందికొట్కూరు మున్సిపాలిటీ చైర్మన్ దాసి సుధాకర్, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, అఖిలేష్ యాదవ్ తెలిపారు. మంత్రి పర్యటన ఏర్పాట్లను బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో పగిడ్యాల, మున్సిపాలిటీ పరిధిలో రూ.2.38 కోట్ల వ్యయతో ఇండోర్ స్టేడియాల నిర్మాణాలు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ రెండు స్టేడియాలను ప్రారంభోత్సవానికి మంత్రి ఆర్కే రోజా వస్తున్నట్లు తెలిపారు. స్టేడియంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జూపాడుబంగ్లా జడ్పిటిసి పోచ జగదీశ్వర్ రెడ్డి, పగిడ్యాల సర్పంచి పెరుమాళ్ళ శేషన్న, ముచ్చుమర్రి ఎస్సై నాగార్జున, నంద్యాల జిల్లా శాప్ కోఆర్డినేటర్ స్వామి దాసు, రవికుమార్, కర్నూలు జిల్లా శాప్ కోఆర్డినేటర్ శ్రీనాథ్, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శివరామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు కేశవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని, ఎన్నికల్లో చెప్పిన ఏ ఒక్క వాగ్దానాన్ని పూర్తిగా అమలు చేయలేదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు విమర్శించారు. బుధవారం నందికొట్కూరులోని సిపిఎం కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నాయకులు పి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. నిరుద్యోగులు 20 శాతానికి పెరిగిపోయారని, వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేసి దళితుల రిజర్వేషన్లు లేకుండా చేస్తున్నారని అన్నారు. ఈనెల 14న నందికొట్కూరు జై కిసాన్ పార్క్‌లో నియోజకవర్గస్థాయి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, పగిడ్యాల, నందికొట్కూరు మిడుతూరు, జూపాడుబంగ్లా సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. సమావేశంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు ఫకీర్ సాహెబ్, గోపాలకృష్ణ, ఓబులేష్, రామకృష్ణ, మద్దిలేటి, నాగన్న, గోపాల్, షేక్షావలి, బాలకృష్ణ, శివరాముడు, రమణయ్య, సుజ్ఞానం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు నాగేశ్వరరావు

60 కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు : ఎఇ

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని శ్రీరంగాపురం, కోటకొండ, కె.కొత్తూరు గ్రామాల్లో కొత్తగా 60 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ శ్రీరంగాపురం గ్రామంలో ఎల్టి స్తంభాలు బాగాలేవని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చా రన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామానికి కొత్తగా 20 స్తంభా లను మంజూరు చేశామన్నారు. అలాగే ఎల్లా వత్తుల సబ్ స్టేషన్ నుండి కోటకొండ, కె కొత్తూరు ఫీడర్‌కు సంబంధించి కొద్దిగా గాలి వాన వచ్చిన వెంటనే లైన్ సమస్య వస్తుందని రైతులు తన దృష్టికి తీసుకురాగా కొత్తగా 40 స్తంభాలు మంజూరు చేశామన్నారు. మండలంలోని రైతులు గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే మండల విద్యుత్ అధికారికి తెలియజేయాలని కోరారు.

మంజూరైన కొత్త విద్యుత్ స్తంభాలు

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఇ.పి.నెం.113/2022 ఇన్ ఒ.యస్.59/2018

ఉస్సేన్‌రెడ్డి. ...డి.హెచ్.ఆర్

- ఎదురి -

యస్.నారాయణరెడ్డి తండ్రి యస్.సుబ్బారెడ్డి,
ఇంటి.నెం.1-95,డబ్ల్యు.కొత్తపల్లి గ్రామం,
దొర్నిపాడు మండలం,కోవెలకుంట్ల,
నంద్యాల జిల్లా. ...జె.డి.ఆర్

జె.డి.ఆర్ కు ఆర్డర్ 21 రూలు 54(1)
సి.పి.సి ప్రకారం నోటీసులు

పై నెంబరు ఇ.పి. లో డి.హెచ్.ఆర్ తనకు రావలసిన ఇ.పి. మొత్తము రాబట్టుకొనుటకు జె.డి.ఆర్ తాలుకు షెడ్యూలు ఆస్తిని జప్తి కోరినాడు. ఇందులో జె.డి.ఆర్ అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 18-7-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు :
కర్నూలు జిల్లా కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వార్డు నెం.87,లెక్చరర్స్ కాలనీ దగ్గర, సర్వే.నెం.722/1 మరియు 718,కల్లూరు గ్రామం, అప్రువుడ్ లేవౌటు నెం13/1980,లక్ష్మయ్య నగర్, మరియు ప్లాటు నెం.19,డెమొలిస్డ్ ఇల్లు.నెం.87/790 కాళీ స్థలం,
హద్దులు: తూర్పు : ప్లాటు నెం. 29 పడమర : 33 అడుగుల రోడ్డు,
ఉత్తరం : ప్లాటు నెం. 18 దక్షిణం :ప్లాటు నెం.20.
కాళీ స్థలం కొలతలు :
తూర్పు- పడమర :70 అడుగులు (21.3360మీటర్లు),
ఉత్తర-దక్షిణం: 40 అడుగులు (12.1920 మీటర్లు),
పూర్తి స్థలం: 2800 స్క్వియార్ యార్డు. అడుగులు లేదా 311.11 స్క్వియార్ యార్డు.
ఔటాఫ్ ఇట్ 1/4 జాయింట్ షెర్ రెస్పాండెంటుకు సంబందించినది.
మార్కెటు విలువ :రూ.5,00,000/-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 18-7-2023

బి.అనిల్‌కుమార్,
వాది పరం న్యాయవాది,
కర్నూలు.